# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, ఆగష్టు 18, 2014

**MONDAY, 18TH AUGUST, 2014**

14వ శా.స. 2వ సమావేశం, వాల్యూం-2 నంబరు-1

**14TH L.A. II – SESSION, VOL—2 NO.-1**

శక సంవత్సరం-1936, శ్రావణం-27

**27-Sravan, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(రెండవ సమావేశము : మొదటి రోజు)**

**సోమవారం, ఆగష్టు 18, 2014**
**సభ ఉ.గం.9.00లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

---

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభా సమావేశం (ఉ.గం.9.00 లకు.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం – తిరస్కృతి (రాష్ట్రంలో శాంతి భద్రతల అంశంపై) | ..... | 5 |
| 3. | సభా కార్యక్రమం | ..... | 5–19 |
| 4. | నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు మరియు సమాధానాల వాయిదా | ..... | 19 |
| 5. | సభ ముందు ఉంచిన పత్రములు | ..... | 19 |
| 6. | సభ వాయిదా | ..... | 19 |

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## 14వ శాసనసభ, 2వ సమావేశం

**సోమవారం,18వ తేది ఆగస్టు , సం.2014.**

**(సభ ఉదయం సమయం 09.00గం.లకు సమావేశమైనది.**
**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

**(జాతీయ గీతాలాపనతో సభ ప్రారంభమైనది.)**

* * *

## వాయిదా తీర్మానం

మిస్టర్ స్పీకర్: రాష్ట్రంలో శాంతి భద్రతల క్షీణత గురించి శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

Sri G.SRIKANTH REDDY (Rayachoti): Sir, we gave Notice under Rule 67(1) which says:

"Provided that Speaker may, if necessary, hear to the Member concerned before refusing his consent under or holding the Motion as not being in order". రాష్ట్రంలో అరాచకం ఉంది సార్. Why had it got disallowed?

మిస్టర్ స్పీకర్: శ్రీకాంత్ రెడ్డి గారు, వాయిదా తీర్మానాన్ని తిరస్కరించే హక్కు స్పీకర్‌కు ఉంటుంది. ఈ దశలో చర్చను చేపట్టలేము. It is rejected. Now, we will go into the Question Hour.

**Question No.41 is postponed at the request of the Member.**

( సభకు అంతరాయం)

Kindly listen. మీరిచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించబడింది. ఆ విషయంపై చర్చను వేరే పద్ధతిలో చేపట్టవచ్చు ఆ క్రమంలో ముందుకు రండి. First priority will be given to the Question Hour. If you want to speak on Law and Order, come in a different form. Now, we will go into the Question Hour..

( ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి వారి స్థానం నుండి లేచారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన మిగతా సభ్యులందరూ రాష్ట్రంలో గడచిన రెండు, మూడు నెలలుగా శాంతి భద్రతలు క్షీణించాయి, 19 మంది ప్రాణాలు విడిచారు అన్నారు. శాంతి భద్రతల గురించి ఇచ్చిన వాయిదా తీర్మానంపై సభలో వెంటనే చర్చను చేపట్టాలంటూ తమ తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు.)

("నవ్యాంధ్రప్రదేశ్‌ను రక్తాంధ్రప్రదేశ్‌గా మార్చారు', "దేశం గూండాగిరి" అని రాసి ఉన్న ప్లకార్డును సభ్యులు శ్రీ కొడాలి వెంకటేశ్వరరావు ప్రదర్శించారు. సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి "గూండాల తమ్ముళ్ల అరాచకం" అని రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శించారు. సభ్యులు డా.ఎ.సురేష్ "గుండా తమ్ముళ్ల అరాచకం" అని రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శించారు. సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రు జి.శ్రీకాంత్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి "ఆంధ్ర టి.డి.పి. సభ్యులు తెగించి వీధి రౌడీలుగా తిరుగుతున్నారు." అని రాసి ఉన్న ప్లకార్డు ప్రదర్శించారు. అది ముఖ్యమంత్రి వ్యూహమే అన్నారు. సభ్యులు శ్రీమతి ఆర్‌కె. రోజా 'సామాన్యునికి లేని రక్షణతో మనకు, ఈ సభ ఎందుకు', 'సామాన్యునికి రక్షణ కరువైయింది' అన్నారు.)

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి) ః (మైకు లేకుండా) మేం మునిగి పోతున్నాం, సామాన్య మానవుని ప్రాణం కన్నా ముఖ్యమైనది మరేముంది సార్ అన్నారు.

మిస్టర్ స్పీకర్ః దయచేసి సహకరించండి. మీరు శూన్యగంటలో ఈ అంశాన్ని తెలియపర్చండి, లేదా షార్ట్ డిస్కషన్‌స్కు రండి. ఈ విషయంపై చర్చ చేపట్టుటకు అనేక పద్ధతులున్నాయి. ఆ పద్ధతుల్లో ముందుకు రండి. ఆ అంశంపై చర్చను చేడదాం.

( సభకు అంతరాయం)

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి ః (మైకు లేకుండా) ఒకరిపై కేసులు పెడుతున్నారు, మరొకరిపై కేసులు పెట్టక పోవడం అన్న విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకు వెళ్లండి, ప్రజలకు మేలు చేసే అవకాశాన్ని ప్రజలు మీకు కల్పించారు.

మిస్టర్ స్పీకర్ ః నెహ్రు గారు మీరు బీఏసీకి హాజరయ్యారు. సమయం ఎక్కువ కావాలని కోరారు ఉన్న సమయాన్ని వృథా చేసుకుంటే నష్టపోయేది ప్రజలు దయచేసి కూర్చోండి. ఇలా అయితే సభ ఎలా జరుగుతుంది. Come in a different form.

శ్రీ చెవిరెడ్డి భాస్కర రెడ్డి (చంద్రగిరి) ః (మైకు లేకుండా) మా మీద ఎస్సీ, ఎస్టీ కేసు

నమోదు చేశారు, స్వయానా ముఖ్యమంత్రిగారి ఆదేశాలే అయి ఉండొచ్చు సార్, అది ఎంత దుర్మార్గం సార్ అన్నారు.

MR.SPEAKER : Please co-operate. మీకు చాలా అనుభవం ఉంది, వాయిదా తీర్మానంపై చర్చలు ఎప్పుడైనా జరిగాయా, మీరు విషయాన్ని సరైన పద్ధతుల్లో తీసుకురండి చర్చిదాం. Come in a different form. Leader of the oposition garu, please advice your members to go back to their seats. ఎజెండా కంప్లీట్ కావాలంటే మీరు సహకరించాలి.

...

MR.SPEAKER: Please be seated. Leader of the opposition garu, please ask your members to take their seats.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వెల్‌లో నిలబడి 'ఒక ఎమ్మెల్యే పైన దాడి చేశారు', 'వందల సంఖ్యలో తప్పుడు కేసులు పెడుతున్నారు', 'ఎమ్మెల్యేలకే రక్షణ లేదు'. ఎందుకు జరుగుతోందో అడగండి సార్. వాయిదా తీర్మానంపై చర్చకు అనుమతించండి' అంటూ పదే పదే కోరసాగారు.)

Adjournment motion is rejected. We will go to the next item.

శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డిః (వెల్‌లో నిలబడి) సార్, మేము వాయిదా తీర్మానాన్ని కోరాం. తప్పుడు కేసులు పెడుతున్నారు. దీనిపైన వెంటనే చర్చ జరపాలి.

మిస్టర్ స్పీకర్ః ఎజెండా పూర్తి కావాలంటే మీరందరూ సహకరించాలి.

("మా వాయిదా తీర్మానానికి అనుమతిని ఇచ్చి ఉన్నట్లైతే, ఈపాటికే సగం చర్చ పూర్తయ్యేది. దయచేసి దీనిపైన వెంటనే చర్చను చేపట్టండి'' అంటూ వెల్‌లోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతిని కోరసాగారు.)

దయచేసి కూర్చోండి. మీ సబ్జెక్ట్ ప్రాపర్ రూపంలో ఇవ్వండి. మీరు అన్నిటి గురించి మాట్లాడవచ్చు. దయచేసి సహకరించండి. Please don't quarrel. దయచేసి మీమీ సీట్లలో కూర్చోండి.

శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి : (వెల్‌లో నిలబడి) నవ్యాంధ్రప్రదేశ్‌ను రక్తాంధ్రప్రదేశ్ చేస్తున్నారు. రక్తం ఏరులై పారుతోంది. దాదాపు 210 మంది ఆసుపత్రుల్లో ఉన్నారు. గౌరవ

ముఖ్యమంత్రిగారే మో నవీనాంధ్రప్రదేశ్ అంటున్నారు. 'లా అండ్ ఆర్డర్'పై వెంటనే చర్చను చేపట్టండి సార్.

మిస్టర్ స్పీకర్: దయచేసి మీ సీట్లో కూర్చోండి. మీ సబ్జెక్ట్‌ను ప్రాపర్ రూపంలో ఇవ్వండి. మీకు టైం అలాట్ చేసినప్పుడు అన్నీ మాట్లాడుదురుగాని.

('మా మాట వినండి సార్... మా మాట కూడా వినండి.' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతిని కోరసాగారు.)

తప్పకుండా వింటాను. మీరు సబ్జెక్ట్‌ను ప్రాపర్ రూపంలో తీసుకువస్తే, తప్పకుండా అవకాశం ఉంటుంది. Leader of the opposition, please advise your members to sit in their seats.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ వాయిదా తీర్మానంపై చర్చకు అనుమతివ్వాల్సిందిగా కోరసాగారు.)

(కొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'దేశం గుండాగిరి', 'వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి దారుణ హత్య', 'గుంటూరులో తమ్ముళ్ళ అరాచకాలు' అని వార్తా పత్రికల్లో వచ్చిన వార్తల ప్లకార్డులను ప్రదర్శించసాగారు.)

దయచేసి మీ సీట్లలో కుర్చోండి. Please do not waste your time. మీరు ప్రాపర్ రూపంలో సబ్జెక్ట్‌ను తీసుకురండి. మేము టైం అలాట్ చేస్తాం. మీరు అర్థం చేసుకోవాలి.

('నశించాలి...నశించాలి... తప్పుడు కేసులు పెడుతున్న ప్రభుత్వం నశించాలి',
'నశించాలి...నశించాలి... ప్రభుత్వ గూండాయిజం నశించాలి',
'నశించాలి...నశించాలి...హత్యలు చేయిస్తున్న ప్రభుత్వం నశించాలి'
అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు.)

దయచేసి మీరందరూ కూర్చోండి. నెహ్రూ (శ్రీ జ్యోతుల నెహ్రూ)గారూ బిఏసీ సమావేశంలో ఎజెండాపై పూర్తి చర్చ జరగాలని తెలిపారు. ఇప్పుడు ఇలా చేస్తే ఎజెండాపై చర్చ ఎలా జరుగుతుందో చెప్పండి.

('నశించాలి... నశించాలి... దొంగ కేసులు పెడుతున్న ప్రభుత్వం నశించాలి',
'నశించాలి... నశించాలి...నవ్యాంధ్రప్రదేశ్‌ను రక్తాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్న ప్రభుత్వం నశించాలి'
అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు.)

దయచేసి కూర్చోండి.

(వెల్‌లో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'వియ్ వాంట్ జస్టిస్... వియ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేయసాగారు.)

No slogans in the House. No demonstrations in the House. Don't exhibit placards in the House.

(అదే సమయంలో అధికార పక్ష సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి 'వియ్ వాంట్ క్వశ్చన్ అవర్... వియ్ వాంట్ క్వశ్చన్ అవర్' అంటూ నినాదాలు చేయసాగారు. )

(ఇరు పక్షాల శాసనసభ్యులు పోటా పోటీగా నినాదాలు చేయుచుండడంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది.)

శ్రీ చెవిరెడ్డి భాస్కర రెడ్డి(వెల్‌లో నిలబడి): హత్యారాజకీయాలు చేస్తున్న పోలీసు అధికారుల గురించి చర్చకు వెంటనే అనుమతించాలి.

('వియ్ వాంట్ జస్టిస్... వియ్ వాంట్ జస్టిస్' అంటూ వెల్‌లో ఉన్న కొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు కొనసాగించసాగారు.)

(అదే సమయంలో కొందరు అధికార పక్ష సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి 'వియ్ వాంట్ క్వశ్చన్ అవర్... వియ్ వాంట్ క్వశ్చన్ అవర్' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నినాదాలకు పోటీగా నినాదాలు కొనసాగించసాగారు.)

('నశించాలి...నశించాలి...గూండాయిజం చేస్తున్న ప్రభుత్వం నశించాలి', 'నశించాలి...నశించాలి...పోలీసులను గూండాలుగా మార్చిన ప్రభుత్వం వెంటనే నశించాలి' అంటూ మరికొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్: స్లోగన్స్, ప్లకార్డులు సభలో ప్రదర్శించకూడదు. Please withdraw your slogans. Please go to your seats.

..

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నుంచి నినాదాలు చేస్తూ 'సభ్యుల హక్కులను కాపాడాలి, రాష్ట్రంలోని శాంతిభద్రతలపై చర్చ జరపాలి' చర్చ జరుపుతామంటే వెళ్లి సీట్లో కూర్చుంటామని అన్నారు)

MR.SPEAKER: Please withdraw from the well. దయచేసి కూర్చోండి.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిః (వెల్‌లో నిలబడి) 19 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హత్య జరిగింది, శాంతిభద్రతలను కాపాడాలి. శాసనసభ్యులకు, మైనారిటీ సభ్యులకు రక్షణ లేదు.

(YSR Congress Party Members raised the slogans as 'We want justice', 'we want justice', 'we want justice')

(ఈ సందర్భంలో కొందరు అధికారపార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి ' We want Question Hour, We want Question Hour' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నినాదాలకు పోటీగా నినాదాలు కొనసాగించసాగారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నుంచి 'దేశం గూండాగిరి నశించాలి' 'వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారు, పోలీసులను రౌడీలుగా మార్చారు' హత్యారాజకీయాలపై వెంటనే చర్చ జరగాలి' అని నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: This is not the way, బిఏసీలో మీ నాయకులు ఎజెండా మొత్తం చర్చ జరగాలని అన్నారు, సభ గందరగోళంగా ఉంటే చర్చ ఎలా జరుగుతుంది? దయచేసి మీ స్థానాల్లో కూర్చోండి. Please sit down.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి దారుణ హత్య" అనే ప్లకార్డును ప్రదర్శించారు)

దయచేసి కూర్చోండి. దయచేసి మీ సీట్లల్లో కూర్చోండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

దయచేసి సహకరించండి. You are wasting the time of the House, దయచేసి నేను చెప్పేది వింటారా? Come in an appropriate form, otherwise you loose your opportunity. Come in an appropriate form, we will discuss, ముందుగా నోటీస్‌ను

సరైన పద్ధతిలో ఇస్తే ఆ అంశంపై చర్చ జరుగుతుంది. కొత్త రాష్ట్రంలో మొదటి బడ్జెట్ సమావేశంలో మొదటి రోజున విలువైన సభా సమయాన్ని ఈవిధంగా వృథా చేయకండి. Kindly co-operate to run the Business of the House.

(Interruptions continued)

Please let me complete. You come in a different form. మాట్లాడడానికి మీకు సమాయాన్ని కేటాయిస్తానని నేను చెప్పాను. రూల్స్‌కు వ్యతిరేకంగా ఏదీ జరగదు. దయచేసి సహకరించండి. సభా వ్యవహారాలను సజావుగా నడుపుకుందాం. మీరు చెప్పిన సబ్జెక్ట్‌ను సరైన రూపంలో తీసుకురండి. వాటి మీద చర్చిందాం. నేను చర్చకు వ్యతిరేకం కాదు. సభా నియమాలు పాటించండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

మీకూ అవకాశం వస్తుంది, అప్పుడు మీరు చెప్పేది చెప్పండి, అధికారపార్టీ పక్షం నుంచి వారు చెప్పేది చెప్తారు. దయచేసి కూర్చోండి. Please co-operate.

( వెల్‌లో వున్న కొంత మంది వైఎస్సార్‌సీపీ సభ్యులు "వుయ్ వాంట్ జస్టిస్", "వుయ్ వాంట్ జస్టిస్" అంటూ గట్టిగా తమ నినాదాలు కొనసాగించారు.)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ దయచేసి కూర్చోండి. మీకు అవకాశం వస్తుంది. అప్పుడు మీరు చెప్పాల్సింది చెప్పొచ్చు. వాళ్లకు అవకాశమొచ్చినప్పుడు వాళ్లు చెబుతారు. ఎవరికి అవకాశమొచ్చినప్పుడు వాళ్లు మాట్లాడవచ్చు. ఇప్పుడు ప్లీజ్ దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(వెల్‌లో వున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు "మాపార్టీ వారి మీద తప్పుడు కేసులు పెడుతుంటే ఎవరికి చెప్పుకోవాలి సార్", " వైసీపీకి చెందిన ఎస్సీ, ఎస్టీలమీద, మైనారిటీల మీద దౌర్జన్యాలు నశించాలి, వాటి మీద మాట్లాడడానికి వైసీపీ సభ్యులకు అవకాశమివ్వాలి", "శాంతి భద్రతలపై వెంటనే చర్చ జరపాలి", "రౌడీ రాజకీయాలు నశించాలి", "హత్యా రాజకీయాలపై వెంటనే చర్చ జరగాలి", "వుయ్ వాంట్ జస్టిస్" అంటూ పలుమార్లు గట్టిగా నినాదాలు చేశారు. )

మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు రిజెక్ట్ అయింది. అయితే ఆ సబ్జెక్ట్ మీద మీరు మాట్లాడాలనుకుంటే వేరే ఫార్మ్‌లో వస్తే మీకు అవకాశం రావచ్చు. కాబట్టి మీరు ప్రాపర్ ఫార్మ్‌లో వస్తే మీకు అవకాశం వస్తుంది. ముందుగా ఈ ప్రశ్నోత్తరాల సమయం పూర్తి చేసుకుందాము. తరువాత మీరు దానిపై ప్రాపర్ ఫార్మ్‌లో నోటీసు ఇస్తే నిబంధనల మేరకు మీకు అవకాశం వస్తుంది. అంతే తప్ప ఈ విధంగా మీరు చేయడం వల్ల మీ సమయాన్ని మీరు

కోల్పోతారు. అంతే కాకుండా విలువైన సభా సమయం కూడా వృథా అవుతుంది. దయచేసి సహకరించండి. దయచేసి వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి: సర్, మేం కోఆపరేట్ చేస్తాము. మాకు మాట్లాడడానికి ఒక్కసారి అవకాశమివ్వండి. ప్రస్తుత పరిస్థితి గురించి తెలియజేస్తాము. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో మాపార్టీ శాసనసభ్యులపైన, మా పార్టీ కార్యకర్తలపైన తప్పుడు కేసులు పెట్టి అన్యాయంగా వేధిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, దయచేసి కూర్చోండి. సభ జరగడానికి కోఆపరేట్ చేయండి. మీకు మాట్లాడడానికి అవకాశం వచ్చినప్పుడు మీరు చెప్పాల్సింది చెబుదురు కాని. ప్లీజ్ కూర్చోండి. దయచేసి కోఆపరేట్ చేయండి. వారి పార్టీ సభ్యులను కూర్చోవలసిందిగా చెప్పాలని ప్రధాన ప్రతిపక్ష నాయకుడి గారిని కోరుతున్నాను.

( "హత్యా రాజకీయాలపై వెంటనే చర్చ జరగాలి", "దేశం గూండాగిరీ నశించాలి", "వైసీపీ ఎమ్మెల్యేలపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి", "వుయ్ వాంట్ జస్టిస్", "వుయ్ వాంట్ జస్టిస్" అంటూ వెల్‌లో వున్న వైసీపీ సభ్యులు గట్టిగా నినాదాలు చేశారు.)

వెల్‌లో వున్న సభ్యులందరూ దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి... హౌస్‌ను ఆర్డర్‌లోకి తీసుకురావడానికి దయచేసి సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను. ఆ సబ్జెక్టు డిస్కషన్‌కు వచ్చినప్పుడు మీరు మాట్లాడదలచుకున్నది మాట్లాడవచ్చు. ఆ సబ్జెక్టుపై మీకు అవకాశం కల్పించినప్పుడు మాట్లాడవచ్చు. ఇలా వెల్‌లోకి రావడం వల్ల సమయం వృథా అవుతుంది తప్ప ఏం ప్రయోజనం? ఇప్పుడు సభ్యులందరూ దయచేసి మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి. ప్లీజ్ డునాట్ బీ అన్‌రూలీ. దయచేసి వెళ్లి కూర్చోండి. మీకు మాట్లాడడానికి అవకాశమిచ్చినప్పుడు మీరు చెప్పాల్సిందంతా చెప్పొచ్చు. అప్పుడు మిమ్మల్ని ఎవరూ ఆపేవారుండరు. దయచేసి వెళ్లి కూర్చోండి.ప్లీజ్, దయచేసి సహకరించండి.

("వుయ్ వాంట్ జస్టిస్", "వుయ్ వాంట్ జస్టిస్" అంటూ వెల్‌లో వున్న వైసీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER: The House is adjourned for Fifteen Minutes.

**(The House then adjourned for Fifteen Minutes at 9.37 a.m.)**

* * *

...

**(THE HOUSE RE-ASSEMBLED AT 10-27AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)**

MR.SPEAKER: Now let us take up the question hour.

(INTERRUPTIONS FROM YSR CONGRESS PARTY MEMBERS)

Your Adjournment Motion is disallowed. నేను మీకు ఇంతకు ముందే చెప్పాను. You come in a different form and I will allow the discussion. Then you can express all your views. But now, I request you to please co-operate with the Chair. The Leader of the Opposition is on his legs. Please be seated. Kindly co-operate to run the House.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి): (మైకులేకుండా) వాయిదా తీర్మానం... కనీసం ఎందుకు... (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీ నాయకులు మాట్లాడుతున్నారు. Please be seated. Kindly co-operate to run the House and allow the Leader of the Opposition to speak.

(అంతరాయం)

మీ నాయకుడు మాట్లాడేందుకు కూడా మీరు సహకరించకపోతే ఎలా? Please be seated and allow the Leader of the Opposition to speak.

(AT THAT JUNCTURE, YSRCP MEMBERS RUSHED TO THE PODIUM)

మీ నాయకుడిని మాట్లాడనివ్వరా? ఆయన నిలబడి ఉన్నారు, ఆయనను మాట్లాడనివ్వండి.

("రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలి", "ప్రతిపక్ష శ్రేణులపై పాలకపక్ష వర్గాల హత్యలను ఖండిస్తున్నాము" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని నినాదాలు చేయసాగారు)

Please be seated. ప్లకార్డులు ప్రదర్శించకూడదు. Don't bring Placards into the House. Do not violate the rules. నియమనిబంధనలకు వ్యతిరేకంగా ఎవరూ చేయకూడదు. దయచేసి సహకరించండి.

('రెండున్నర నెలల్లో 25 మందిని చంపారు సార్' అని శ్రీ కె.సర్వేశ్వరరావు అన్నారు)
(INTERRUPTIONS CONTINUED)

...

(వెల్‌లోని కొంత మంది వైఎస్ఆర్‌సిపి సభ్యులు ప్లకార్డులు పట్టుకుని "వుయ్ వాంట్ జస్టిస్" అని నినాదాలు చేయసాగారు – కొంత మంది వైఎస్ఆర్‌సిపి సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు)

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట) : (పోడియం నుంచి) మీరు చర్చకు అవకాశం ఇస్తామన్నారు.

మిస్టర్ స్పీకర్: మీకు చర్చకు అవకాశం ఇస్తాను. Please come in a different form. మీరు సహకరిస్తే చర్చకు అవకాశం ఇస్తాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, మీ ద్వారా ప్రతిపక్ష పార్టీకి అప్పీల్ చేస్తున్నాను. దయచేసి మీరు సహకరించండి. మొట్టమొదటి సమావేశంలో చాలా విషయాలు చర్చించుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయం మీద మీరు ఏ రూపంలో వచ్చినా సరే ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంది.

(ప్రతిపక్ష సభ్యులు "వుయ్ వాంట్ జస్టిస్" అని నినాదాలు చేయసాగగా సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

ఎవరైతే గత 10 సంవత్సరాలు ఈ రాష్ట్రంలో హత్యలు చేయించారో, ఎర్ర చందనం స్మగ్లింగ్‌లో ఉన్నారో, దొంగనోట్ల ముఠాలో ఉన్నారో వాళ్లందరి విషయాలన్నీ అసెంబ్లీలో చర్చకు వస్తాయనే ఉద్దేశంతో ఈరోజు కావాలని అసెంబ్లీ జరుగకుండా చేస్తున్నారు. మరలా నేను ప్రభుత్వ పరంగా రిక్వెస్ట్ చేస్తున్నాను. మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము. దయచేసి సహకరించండి. ఈరోజున ఎంత బాధ కలుగుతున్నదంటే రాష్ట్రంలో హత్యా రాజకీయాలను ప్రోత్సహించిన వ్యక్తులే ఈరోజు అసెంబ్లీలో హత్యా రాజకీయాల గురించి అసెంబ్లీలో మాట్లాడుతున్నారంటే చాలా బాధ కలుగుతున్నది. ఏదేమైనా సరే ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది ఎవరి వల్ల హత్యలు జరిగాయి, ఎవరు ఈ రాష్ట్రంలో హత్యా రాజకీయాలను ప్రోత్సహించారు, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న వ్యక్తులు, లక్ష కోట్ల రూపాయలు దోచుకున్న వ్యక్తులు అనేకమైన ఆరోపణలున్న వ్యక్తులు, వారి విషయాలన్నీ శాసన సభలో చర్చకు వస్తాయనే ఉద్దేశంతో కావాలని అసెంబ్లీ జరుగకుండా చేస్తున్నారు. అది మంచి పద్ధతి కాదు.

ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర అభివృద్ధి గురించి ఆరు మిషన్లు ఏర్పాటు చేశారు. ఈ సభ ద్వారా, ఆ మిషన్ల ద్వారా ప్రజానీకానికి ఏయే కార్యక్రమాలు చేస్తున్నామో ఈరోజు శాసన సభలో చెప్పాలని నిర్ణయించారు కాబట్టి ఆ విషయాలన్నీ బయటకు రాకుండా చేయాలని కావాలని చేస్తున్నారు. నేను వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ఒకే విషయం గురించి

అడగదలచాను. మీరు పులివెందులలో జరుగుతున్నటువంటి రాజకీయ హత్యల గురించి ఒకసారి ఆలోచించండి. రాష్ట్రంలో జరుగుతున్న హత్యల గురించి ఆలోచించండి. దయవుంచి ప్రభుత్వం నుంచి రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు దయచేసి సహకరించి మీరు ఏ రూపంలో వచ్చినా సరే, ఎన్ని రోజులు చర్చిద్దామన్నా సరే ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దయచేసి ఎజెండా జరగడానికి సహకరించాలని ప్రభుత్వ పరంగా కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. మీ లీడర్ నిల్చున్నారు. దయచేసి మాట్లాడనీయండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట) ః సార్, ఇది సభా సంప్రదాయమా?

మిస్టర్ స్పీకర్ః నెహ్రూ గారూ, మీరు సభా సంప్రదాయం గురించి చెప్పారు. వాయిదా తీర్మానాల మీద ఎప్పుడన్నా చర్చ జరిగిందా చెప్పండి? You are violating the Rules. దయచేసి కూర్చోండి. అందరూ సహకరించాలి. వాయిదా తీర్మానాలు తిరస్కరించిన తరువాత దాని మీద చర్చ చేయాలని పట్టుబడితే ఎలా?

శ్రీ జ్యోతుల నెహ్రూః సార్, మాకు మీరే న్యాయం చేయాలి.

మిస్టర్ స్పీకర్ః మీ లీడర్ మాట్లాడటానికి లేచి నిల్చుని ఉంటే మీరే మాట్లాడనివ్వలేదు. దయచేసి వినండి. వెల్‌లో నిల్చోవద్దు. దయచేసి కూర్చోండి.

శ్రీ జ్యోతుల నెహ్రూః ఆస్తులు పోగొట్టుకోవచ్చు కానీ ప్రాణాలు పోతే తిరిగి రావు. ఆ అంశం మీద మాట్లాడటానికి దయచేసి మాకు మైకు ఇవ్వండి. మీరు మైకు ఇవ్వని కారణంగానే మేము పోడియం దగ్గరకు వచ్చాము.

మిస్టర్ స్పీకర్ః ప్రతిపక్ష నాయకునికి, మీ లీడర్‌కి మాట్లాడటానికి అవకాశం ఇచ్చాను. దయచేసి మాట్లాడనీయండి. దయచేసి కూర్చోండి. No discussion on the subject. You can only make a mention. Your Adjournment Motion is rejected. No speech please. If you want to make a mention, you can. When the Adjournment Motion is rejected, you cannot speak on that. తిరస్కరించిన అంశం మీద మాట్లాడటానికి అవకాశం లేదు. దయచేసి కూర్చోండి. నెహ్రూ గారు రూల్స్ మాట్లాడుతున్నారు. ఏ రూల్ ప్రకారం తిరస్కరింపబడిన అంశం మీద మాట్లాడతారో చెప్పండి?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, వాయిదా తీర్మానం అన్నది the most important provision.. పబ్లిక్ ఇంటరెస్ట్‌కు సంబంధించిన అంశంపైన ఇచ్చే మోషన్. నాకు తెలియక అడుగుతున్నాను. మూడు నెలల్లో 11మందిని అతి కిరాతకంగా చంపేశారు. దాదాపుగా... (ఈ సందర్భంలోటిడిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు) 11 మందిని అతి కిరాతకంగా చంపారు. ఏమి యాక్షన్ తీసుకున్నారని అడిగితే, ఫలాన యాక్షన్ తీసుకున్నామని చెప్పే పరిస్థితి లేదు. దాదాపుగా 119 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఏమి యాక్షన్ తీసుకున్నారని అడిగితే ఫలానా యాక్షన్ తీసుకున్నామని చెప్పే పరిస్థితి లేదు. వాళ్ల కుటుంబ సభ్యుల వద్దకు వాళ్లని పరామర్శించడానికి వెళితే వాళ్లు ఎటువంటి భయాందోళనలో బతకుతున్నారో మా కళ్లకు కనబడేలా వాళ్లు బాధపడుతుంటే ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని అడుగుతున్నాను.

...

.

మిస్టర్ స్పీకర్ ః దయచేసి వినండి. లా అండ్ ఆర్డర్ మీద మీరిచ్చిన అడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇంపార్టెంటు కాదని నేను అనడం లేదు. కానీ క్వశ్చన్ అవర్, బిజినెస్ ఆఫ్ ది డే, పోస్ట్ పోన్ చేయాల్సిన అవసరం లేదని చెప్పడం జరిగింది. You come in a different form on the same subject. I will allow discussion.

(Repeated interruptions from the Opposition Benches)

You cannot dictate the Business. There are set of rules. రూల్స్, సభాసాంప్రదాయాలు, కొన్ని పద్ధతులు మనకు ఉన్నాయి. వాటి ప్రకారం మనం ముందుకు వెళదాం. ప్లీజ్.. దయచేసి మీరందరు కోఆపరేట్ చేయండి. Your Notice for Adjournment Motion has been rejected. దాని మీద చర్చ లేదు. క్వశ్చన్ అవర్‌కి వెళదాం.

(అంతరాయం)

లా అండ్ ఆర్డర్ కారణాల పైన మీరిచ్చిన అడ్జెర్న్‌మెంట్ మోషన్‌ని రిజక్ట్ చేశాము. You come in a different form and it will be allowed in due course of time. అంతే తప్ప, మేము చెప్పిందే జరగాలి అనేది కరెక్ట్ కాదు. Subject may be important. But please come in a different form.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైక్ లేకుండా) ః రూల్ పొజిషన్ కూడా ఉంది సార్. అడ్జెర్న్‌మెంట్ మోషన్ ఎందుకు ఇచ్చామో మేము తెలియజేయాలి కదా..

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు తమ స్థానాలను విడచి వెల్‌లోకి రాసాగారు)

MR.SPEAKER: Please be seated. Let us take up the question hour.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్ రెడ్డి గారు మిమ్మల్నందరినీ వెల్‌లోకి పంపిస్తున్నారు. It is not correct. మీరు కోఆపరేట్ చేయాలి. మీరు వెల్‌లోకి వస్తే ఎట్లా? This is not the way.

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరుకొని 'వుయ్ వాంట్ జస్టిస్.. వుయ్ వాంట్ జస్టిస్.. హత్యా రాజకీయాలను ఖండిస్తున్నాం' అంటూ నినాదాలను చేయసాగారు)

MR.SPEAKER: This is not the way. Please co-operate.

(నినాదాలు కొనసాగాయి)

శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి (పత్తికొండ): అధ్యక్షా, బీఏసీలో వాళ్ల నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారు దాదాపు 20 పాయింట్ల గురించి మాట్లాడారు. ఆ 20పాయింట్లకు సమాధానాన్ని మేము చెబుతాము. బడ్జెట్ సెషన్‌లో ఇవన్నీ చర్చకు రావచ్చు. మీకు మాట్లాడే అవకాశం కూడా వస్తుందని మేము చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఉదయం 9.00 నుండి 12.00 వరకు కచ్చితంగా క్వశ్చన్ అవర్ ఉంటుందని మేము చెప్పడం, అందుకు జగన్మోహన్‌రెడ్డి గారు ఒప్పుకున్నారని చెప్పడం జరిగింది. అలాగే వారు చెప్పిన 20 పాయింట్ల మీద చర్చించడానికి బడ్జెట్ సెషన్‌లో అవకాశం ఇస్తాము మాట్లాడవచ్చని కూడా చెప్పడం జరిగింది. ఇవన్నీ కాకుండా ఈ రోజు అసెంబ్లీని స్టాల్ చేయాలనే దురుద్దేశంతో ఇవన్నీ చేస్తున్నట్లు నాకు అనిపిస్తోంది. మీకు ఏమాత్రం మేము లొంగము, ఏ మాత్రం మేము ఈల్డ్ కామని మనవి చేస్తున్నాను.

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్దనే నిలబడి 'వుయ్ వాంట్ జస్టిస్.. వుయ్ వాంట్ జస్టిస్.. ' అంటూ నినాదాలను చేయడం, అందుకు అధికార పార్టీ సభ్యులు వాదించడంతో సభలో తీవ్ర అంతరాయం కొనసాగింది)

మిస్టర్ స్పీకర్ : ఒక అడ్జెర్న్‌మెంట్ మోషన్ రిజక్ట్ అయిన తర్వాత దానిని డిస్కస్ చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. You are violating the rules. Please be seated.

(సభలో తీవ్ర అంతరాయం కొనసాగింది)

The House is adjourned for fifteen minutes.

(Then the House adjourned at 10.46 a.m.)

* * *

...

**(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉ. గం.11.16 ని.లకు సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

MR.SPEAKER: Yes, we will go into the Agenda. Question Hour.

(సభ సమావేశం కాగానే గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జ్యోతుల వెంకట అప్పారావు (జ్యోతుల నెహ్రూ ), జి.రవి కుమార్, శ్రీమతి ఆర్.కె.రోజ, శ్రీమతి జి. చరితా రెడ్డి, జి.శ్రీకాంత్ రెడ్డి, కె.శ్రీధర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు వారి స్థానాల్లో నుంచి బయలుదేరి వెల్ వద్దకు చేరుకున్నారు. "ప్రతిపక్షాల నాయకులపై పాలకపక్ష వర్గాల హత్యలను ఖండించాలని, ప్రతిపక్షవర్గాలపై పాలకపక్ష అక్రమ కేసుల బనాయింపు అప్రజాస్వామికమని, రాజకీయ దాడులు, అక్రమ కేసుల బనాయింపులు, రాజకీయ హత్యలపై విచారించాలని, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని, ప్రభుత్వ నిరంకుశత్వం నశించాలి, ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు, రాష్ట్రంలో శాంతిభద్రతలు కావాలి" అని వ్రాసిన ప్లకార్డులను చేతబూని వెల్ వద్ద నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్: సభ సజావుగా జరిగేందుకు అందరూ సహకరించండి. I told very clearly that the Adjournment Motion was disallowed. We have to take up the Question Hour. Please co-operate. Please be seated. Please co-operate to complete the business of the day.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (మైక్ లేకుండా): రాష్ట్రంలో అరాచకాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రజలకు రక్షణ కొరవడింది సార్, దయచేసి చర్చకు అవకాశం ఇవ్వండి. గౌరవ ప్రతిపక్షనాయకులకు మాట్లాడే అవకాశం కల్పించండి, సామాన్యులకు రక్షణ కరువైంది. ఆడపడుచులపై కూడా అరాచకాలు ఎక్కువైపోయినాయి సార్.

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట): సార్, చర్చకు అనుమతించండి.

మిస్టర్ స్పీకర్: దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. సహకరిస్తే సభ సజావుగా జరగడానికి అవకాశం ఉంటుంది. Nehru garu, when the motion is disallowed, what do you want to say? Let us go into the next business of the day. (అంతరాయం) మీరు ఎజెండా పైన సభలో చర్చించుకోకుండా ఉంటే ఎట్లా? దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. చైర్‌కు సహకరించండి. Please co-operate. Let me complete our business. ఎజెండా పైన చర్చించండి. When the motion is disallowed, there is no need to discuss about it. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(నినాదాల కొనసాగింపు, సభకు అంతరాయం)

Please go to your seats. దయచేసి సహకరించండి. Please withdraw slogans and placards. (నినాదాల కొనసాగింపు, సభకు అంతరాయం) (We want justice అంటూ వెల్‌లోని ప్రతిపక్షసభ్యుల నినాదాలతో సభకు అంతరాయం కలుగసాగింది)

**All Questions are postponed.**

**Papers included in the Agenda are deemed to have been laid.**

**PAPERS LAID ON THE TABLE**

1. A copy of the Andhra Pradesh Police (Reforms) Ordinance, 2014 (A.P. Ordinance No.1 of 2014), as required under Clause 2(a) of article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh (Agriculture Produce and Livestock) Markets Ordinance, 2014 (A.P. Ordinance NO.2 of 2014,) as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2014 (A.P. Ordinance No. 3 of 2014), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

(We want justice అంటూ వెల్‌లోని ప్రతిపక్షసభ్యుల నినాదాలచే సభకు అంతరాయం)

MR.SPEAKER: Now, the House is adjourned to meet at 9.00 AM tomorrow.

**(The House then adjourned at 11.20 A.M. to meet again at 9.00 AM on Tuesday, 19th August, 2014)**